3 MAY 2020 ENADU

● **యానాం:** యానాం, పుదుచ్చేరి ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడా నికి ఎల్‌జీ కిరణ్‌బేడీ ప్రయత్నిస్తున్నారని ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం ఆరోపించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే ఊరుకోమని, మల్లాడి తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎల్‌జీ కిరణ్‌బేడీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

● **యానాం:** హరియాణాలోని యమునానగర్ నవోదయ విద్యాలయంలో చిక్కుకుపోయిన 15 మంది యానాం విద్యార్థులను రప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా శనివారం తెలిపారు.

SAKSHI

3 MAY 2020

## యానాం ఆర్‌ఏవో ఆఫీసును సంప్రదించాలి

**యానాం:** యానాంకు చెందిన వారు విద్య, ఉపాధి, వైద్యం తదితర అవసరాలకు ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్లినవారు తిరిగి యానాంకు రావాలనుకుంటే యానాం ఆర్‌ఏఓ ఆఫీసులోని నోడల్ అధికారి మహీంద్ర వర్మన్ (85009 03446)ను సంప్రదించాలని పరిపాలనాధికారి శివరాజ్ మీనా సూచించారు. అదే విధంగా వెల్‌కమ్ బ్యాక్ డాట్ పీవై డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. హర్యానాలో చిక్కుకుపోయిన 15 మంది నవోదయ విద్యార్థులను తీసుకురావడానికి పీఆర్టీసీ బస్సును అక్కడికి పంపుతున్నట్టు తెలిపారు. పుదుచ్చేరిలో ఉన్న వారు యానాం రాదలిస్తే తక్షణం వారి పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

ANDHRA PRABHA

3 MAY 2020

## నిత్యావసర వస్తువుల పంపిణీ

**యానాం ప్రభ న్యూస్:** యానాం నియోజకవర్గంలో లాక్ డౌన్ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పివై04 ఆటో డ్రైవర్లకు ప్రముఖ వ్యాపారవేత్త కాప గంటి జై బాబు కుటుంబ సభ్యులు శనివారం ఉదయం నిత్యావసర వస్తువులను అందజేశారు స్థానిక విష్ణాలయం వీధిలో గల జై బాబు స్వగృహం నందు కుమారులు సుమన్ ,పవన్ లు , మనవడు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులను అందజేశారు గతంలో కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వందలాది కుటుంబాలకు కాయగూరలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు

# యానాం అభివృద్ధిని అడ్డుకుంటున్న కిరణ్ బేడి : మంత్రి మల్లాడి

**యానాం ప్రభ న్యూస్ :**

కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలోని నాలుగు సంవత్సరాలుగా జరగవలసిన అభివృద్ధిని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటున్నారని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆరోపించారు ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా కిరణ్ బేడీ బాధ్యతలు స్వీకరించినప్పుడు నుండి అభివృద్ధి, సంక్షేమాలకు ఆటంకంగా మారిందని రోజువారీ



వ్యవహారాల్లో తలదూర్చి ప్రతి ఫైల్ నిలిపివేస్తూ నాలుగు సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు తాను ఐపీఎస్ అధికారి గా ఉన్నప్పుడు, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు పలు తప్పిదాలను ఆయన ఖండించారు కేంద్ర ప్రభుత్వం పుదుచ్చేరికి సహాయ సహకారాలు అందించిన అప్పటికీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ పెడుతున్న ఆటంకాల వల్ల కేంద్రానికి చెడ్డ పేరు వస్తుంది అన్నారు అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ తనవద్ద లేవని పలుమార్లు అంటున్నారని ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేస్తే నేను నిరోపంస్తాను అన్నారు.

3 MAY 2020 ANDHRA JYOTHI

## ఎరుపు రంగు రేషన్ కార్డుదారులకు కందిపప్పు

యానాం, మే 2: లాక్‌డౌన్ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం ఇస్తున్న కందిపప్పును
యానాంలో ఎరుపు రంగు రేషన్ కార్డుదారులకు మూడు కిలోల చొప్పున పంపిణీ
చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు యానాం పరిపాలనాధికారి శివరాజ్‌మీనా తెలి
పారు. 15మెట్రిక్ టన్నుల కందిపప్పు యానాం వచ్చింది. గోదాములో జరుగు
తున్న ప్యాకింగ్ ప్రక్రియను ఆయన సీసీటీవీ ద్వారా పరిశీలించారు. అలాగే పుదు
చ్చేరిలో ఉన్న ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షించారు.

**యానాం:** విష్ణాలయం వీధికి చెందిన వ్యాపారవేత్త కాప
గంటి జయబాబు ఆటోడ్రైవర్లకు నిత్యావసరాలు పంపిణీ
చేశారు. యానాం రజక ఉద్యోగుల ఆధ్వర్యంలో రజకులకు
నిత్యావసరాలు పంపిణీ చేశారు. యానాం నల్లం విద్యాసంస్థల
అధినేత నల్లం నాగబాబు, రాములు పారిశుధ్య, ప్రభుత్వ
సిబ్బంది 350మందికి టిఫిన్లు అందజేశారు.

3 MAY 2020 PRAJA SAKTHI

యానాం : పుదుచ్చేరి అరవిందో ఆశ్రమ నిర్వాహకులు తమ దాతత్వాన్ని చాటుకొన్నారు. రాష్ట్ర ముఖ్య పట్టణమైన పుదుచ్చేరిలో అరవిందో ఆశ్రమం నిర్వాహకులు 500 పిపిఇ కిట్లను ప్రభుత్వానికి అందించారు. ఈ కిట్లను అసెంబ్లీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కష్ణారావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



మంత్రి మల్లాడికి కిట్లు అందజేస్తున్న ప్రతినిధులు

యానాం : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆటో డ్రైవర్లకు ప్రముఖ వ్యాపారవేత్త కాపగంటి జయబాబు కుటుంబ సభ్యులు నిత్యావసర వస్తువులను అందజేశారు. సుమన్, పవన్ పాల్గొన్నారు.